క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

గుర్రంపోడు : మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జి.రాగిణి తెలిపారు. ఆరో తరగతిలో 100 సీట్లు,7, 8, 9, 10 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు మీ సేవా కేంద్రాల ద్వారా ఆన్‌లైన్ సెంటర్‌లో ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, పీహెచ్‌సీ విద్యార్థులు రూ.125 , జనరల్ విద్యార్థులు రూ.200 చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

పశుపోషణతో ఆర్థికాభివృద్ధి సాధ్యం

త్రిపురారం : రైతులు వ్యవసాయంతో పాటుగా పశుపోషణ చేపట్టడంతో ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని మార్కెట్ చైర్మన్ సత్యం అన్నారు. శుక్రవారం నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని కామారెడ్డి గూడెంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్యశిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరం

హాలియా : ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హాలియా సీఐ జనార్దన్ గౌడ్ అన్నారు. పట్టణంలోని టైం స్కూల్‌లో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాల డైరెక్టర్స్ కత్తి కోటిరెడ్డి, మందా నరేందర్‌రెడ్డి ఉన్నారు.

వేములపల్లి(మాడుగులపల్లి) : ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని డీటీసీ వాణి అన్నారు. శుక్రవారం మాడుగులపల్లి మండలంలోని టోల్ ప్లాజా వద్ద రోడ్డుపై వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. కార్యక్రమంలో లావణ్య, మల్లికార్జున్, చంద్రశేఖర్, సోనిప్రియా పాల్గొన్నారు.

నాణ్యమైన సేవలు అందించాలి



సముద్ర ఇన్ లాడ్జిని ప్రారంభిస్తున్న వెంకయ్య, అమరేందర్‌రెడ్డి

నల్లగొండ: నాణ్యమైన సేవలు అందించి ప్రజల విశ్వాసం పొందాలని నల్లగొండ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి, సముద్రాల వెంకయ్య సూచించారు. శుక్రవారం నల్లగొండ క్లాక్‌టవర్ సెంటర్‌లో సముద్ర ఇన్ లాడ్జిని వారు ప్రారంభించి మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో సేవలందించేందుకు ఆధునిక హంగులతో లాడ్జిని నిర్మించిన సముద్రాల శ్రీనివాస్‌ను అభినందించారు. నిర్వాహకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి వచ్చే వ్యాపారులు, రాజకీయ నాయకులు, వీఐపీలు, అధికారులు బస చేసేందుకు విలాసవంతమైన సౌకర్యాలతో ఏసీ, నాన్ ఏసీ రూమ్స్, లగ్జరీ రూమ్స్, మీటింగ్ హాల్ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో శ్రీనిధి, మెహర్‌బాబా, విజయ్‌కుమార్, డాక్టర్లు పీవీఎస్.మూర్తి, హిమవంతరెడ్డిలు పాల్గొన్నారు.

వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



కొండ మల్లేపల్లి : శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్, తదితరులు



మిర్యాలగూడ : స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దంపతులు

సాక్షి, నెట్‌వర్క్ : వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని శుక్రవారం వైష్ణవ దేవాలయాలు కిటకిటలాడాయి. స్వామిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకోవాలని ఉదయాన్నే భక్తులు పోటెత్తారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి దంపతులు మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, గీతామందిర్‌లో ప్రత్యే పూజలు చేశారు. అలాగే దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ పలు వైష్ణవ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ కొండమల్లేపల్లి మండలం పీల్యాతండాలోని వేంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే నాగార్జున సాగర్ కృష్ణాతీరంలోని వైష్ణవ ఆలయాల్లో ముక్కోటి శోభ సంతరించుకుంది. హాలియాలోని పలు ఆలయాల్లో భక్తులు బారులుదీరారు. అనంతరం ప్రసాదాలు స్వీకరించారు.



మిర్యాలగూడ : శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో..



పెద్దవూర : కోదండరామాలయంలో..



హాలియా : శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



కొండమల్లేపల్లి : మల్లెల గుట్టపై ఉన్న గోదా వేంకటేశ్వరస్వామి ఆలయంలో..



కొండమల్లేపల్లి : పూజల్లో పాల్గొన్న రవీంద్రకుమార్



మిర్యాలగూడ టౌన్ : యాద్గార్‌పల్లిలో..



డిండి: సాయిబాబా ఆలయంలో..

బడుల బలోపేతానికి దాతల సహకారం ఎనలేనిది

• సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్



సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

మిర్యాలగూడ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు అందిస్తున్న సహకారం ఎనలేనిదని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో విద్యార్థులకు టై, బ్యాడ్జీ, బెల్టులను పంపిణీ చేశారు. దీంతో పాటు మిని గ్రీన్ గార్డెన్‌ను అయన ప్రారంభించి మొక్కలను నాటి మాట్లాడారు. పాఠశాలల్లో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులు దాతలుగా మారి విద్యార్థుల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, ఎంఈఓ బాలునాయక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు రవినాయక్, నర్సిరెడ్డి, ఏఏపీసీసీ చైర్మన్ భవాని, ఉపాధ్యాయులు కుర్ర కృష్ణకాంత్‌నాయక్, ఉపేందర్, ముంతాజ్‌బేగం, దావుర్యా, సంతోష్, అనిత, జ్యోతి, ధనలక్ష్మీ, అశ్విని, లక్ష్మయ్య, జంగయ్య, స్వామి, పాల్గొన్నారు.

కాపర్ వైర్ చోరీ

పెద్దవూర : విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పగలగొట్టి అందులోని కాపర్ వైరును చోరీ చేసిన సంఘటన గురువారం రాత్రి మండల పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం మండలంలోని పోతునూరు గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు కలిసి తమ వ్యవసాయ బోర్ల కోసం పోతునూరు స్టేజీ సమీపంలోని జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారిని ఆనుకుని టోల్గెట్ వద్ద ఏర్పాటు చేసుకున్నారు. గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తీగలు కట్ చేసి ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. గద్దెపై నుంచి ట్రాన్స్‌ఫార్మర్‌ను కింద పడేసి పగులగొట్టారు. అందులోని కాపర్ వైరును చోరీ చేసి తీసుకెళ్లారు. ఉదయం వ్యవసాయ భూముల వద్దకు వెళ్లిన రైతులు తమ పక్కనున్న బోర్లు పోస్తుండటం, తమ బోర్లు పోయకపోవడాన్ని గమనించి ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లగా ట్రాన్స్‌ఫార్మర్‌ను కిందపడేసి పగులగొట్టి కాపర్ వైర్‌ను చోరీ చేసినట్లుగా గుర్తించారు. పోలీసులకు, సంబంధిత ట్రాన్స్‌కో ఏఈ దాసయ్యకు ఫిర్యాదు చేశారు. ట్రాన్స్‌కో ఏఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి.వీరబాబు తెలిపారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి కేసులో వ్యక్తి అరెస్టు

మిర్యాలగూడ అర్బన్ : ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసి గాయపరిచిన కేసులో ఓ వ్యక్తికిని ఆరెస్ట్ చేశారు. టూ టౌన్ సీఐ నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం..గత నెల 18న ఆర్టీసీ బస్టాండ్‌లో హైదరాబాద్ – మిర్యాలగూడ డిపో బస్సును ప్లాట్ ఫాం మీదకు తెచ్చే సమయంలో డ్రైవర్ శ్రీనివాస్ అడ్డంగా ఉన్న నూనావత్ అఖిల్‌కు చెందిన బండిని పక్కకు తీయమని చెప్పాడు. దీంతో అఖిల్ డ్రైవర్‌ను దుర్భాషలాడుతూ విధులకు ఆటంకం కలిగించడంతో పాటు దాడి చేసి గాయపర్చాడని తెలిపారు. డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసి అనంతరం అఖిల్‌ను శుక్రవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చగా మెజిస్ట్రేట్ అఖిల్‌కు 14 రోజుల రిమాండ్ విధించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రాంబాబు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా వినోద్‌చారి

చందంపేట : భారతీయ జనతా పార్టీ చందంపేట మండల అధ్యక్షుడిగా గాగిళ్లాపురం గ్రామానికి చెందిన గుంటోజు వినోద్‌చారి నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకులు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

• దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



కొత్త బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

దేవరకొండ : ప్రయాణికులు ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని దేవరకొండ ఆర్టీసీ డిపోలో నూతన ఆర్టీసీ బస్సును ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆర్టీసీ బస్సుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధికి అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. యాపలబాయి తండాకు బస్సు సౌకర్యం కల్పించినందుకు గాను గ్రామస్తులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం శివశంకర్, మున్సిపల్ చైర్మన్ నర్సింహ , సిరాజ్‌ఖాన్, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, ఏడీఎం సైదులు, సురేష్‌గౌడ్ పాల్గొన్నారు.

గిరిజన, ఆదివాసీలకు అండగా కాంగ్రెస్

నాగార్జునసాగర్ : గిరిజన ఆదివాసీలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ తెలిపారు. వారం రోజులుగా నడుస్తున్న శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించి పలు రాష్ట్రాల నాయకులనుద్దేశించి మాట్లాడారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమం ముందుగా తెలంగాణలో ఏర్పాటు కావడం, ఎంతోమంది మేధావులు వచ్చి శిక్షణ ఇవ్వడం గర్వంగా ఉందన్నారు. ఇక్కడ నేర్చుకున్న విషయాలను అన్ని రాష్ట్రాల్లోని గిరిజన, ఆదివాసీలను చైతన్యం చేసేందుకు వినియోగించుకోవాలన్నారు. అటవీ హక్కులు చట్టాలు, రాజ్యాంగంపై అవగాహన, ఎదుర్కొంటున్న సమస్యలు, వాటికి పరిష్కారాలు తదితర అంశాలపై మేధావులు చర్చించినట్లు తెలిపారు.

యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి



త్రిపురారం : పెద్దదేవులపల్లిలో విద్యార్థులకు క్రీడా వస్తువులు పంపిణీ చేస్తున్న యువత

హాలియా : స్వామి వివేకానందుడి జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ యాదగిరి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ -1 ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి వివేకానంద 162వ జయంతి వేడుక ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ కాంతయ్య, సీహెచ్ రాజు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

త్రిపురారం : మండలంలోని పెద్దదేవులపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో జాతీయ యువజన దినోత్సవాన్ని స్వామి వివేకానంద యువజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి త్రిపురారం ఎంఈఓ రవి నాయక్, ఉపాధ్యాయులు, యువజన సంఘం సభ్యులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక యువకులు పసుల మధు, సింగం శ్రీనివాస్ సహకారంతో గ్రంథాలయానికి జాతీయ నాయకులు పుస్తకాలు, క్రీడా వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమలో ఇన్‌చార్జ్ హెచ్ఎం రామారావు, ఉపాధ్యాయులు లక్ష్మయ్య, గోవర్ధన్ రెడ్డి, ఆశారాణి, మల్లారెడ్డి, ఇనాయతుల్ల, రాములు, సైదులు, జ్యోతి, మోతీలాల్, దయాకర్, మధు, యువజప సంఘం సభ్యులు లోకేష్ శర్మ, కోరెపల్లి సతీష్, పరుశురాం, సింగం వినయ్, సందీప్, శంకర్, కిట్టు, కోటేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

మిర్యాలగూడ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ బాలునాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపు ప్రభుత్వ పాఠశాలలో వసతుల కొరత ఉందని దాతలు సహకరించాలని కోరారు. కస్తూరి ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా కస్తూరి ఫౌండేషన్ సభ్యుడు గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోని ఆ దిశగా కష్టపడి చదివి అనుకున్న లక్ష్యానికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బాష్యానాయక్, ఉపాధ్యాయులు సుదర్శన్‌రెడ్డి, జానయ్య, లక్ష్మీనారాయణ, ఉషారాణి, ఇందిరా, ఆదిలక్ష్మీ, యుగేందర్, వెంకటలక్ష్మీ, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కక్షపూరిత రాజకీయాలు మానుకోవాలి

మిర్యాలగూడ : సీఎం రేవంత్‌రెడ్డి కక్ష పూరిత రాజకీయాలు మానుకోవాలని జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటివరకు రుణమాఫీ కేవలం 35శాతం మందికే జరిగిందని, రైతు భరోసా జాడే లేదన్నారు.

ఆర్థిక సాయం అందజేత

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన దాసరి సతీశ్ –సప్నల గుడిసె ఇటీల ప్రమాదవశాత్తు దగ్ధమైంది. శుక్రవారం ఆ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ సహకారంతో గాంధీనగర్‌లోని పెద్ద వెంకటరమణ రైస్ మిల్లు యాజమాన్యం మాశెట్టి శ్రీనివాస్ రూ.10వేల ఆర్థిక సాయంగా అందజేశారు.

శ్రీనివాస్‌నగర్‌లో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి పర్యటన



గ్రామస్తులతో ప్రతినిధి జయరాం

మిర్యాలగూడ : మండలంలోని శ్రీనివాస్‌నగర్‌లో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి జయరాంతో పాటు తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి కార్యాలయ అధికారులు సెల్వరాజు, నజీర్‌లు శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాజీ సర్పంచ్ భోగవెల్లి వెంకటరమణచౌదరితో కలిసి గ్రామస్థాయి ఉద్యోగులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, ఎస్‌హెచ్‌జీ గ్రూపు సభ్యులతో సమావేశం నిర్వహించి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా స్వచ్ఛభారత్, స్వచ్ఛ గ్రామీణ్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి నుంచి చెత్త సేకరణ, సెగ్రిగేషన్ షెడ్‌లో తడి, పొడి చెత్త వేరు చేసి ఎరువుల తయారీ విధానం గురించి తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో చెత్త సేకరణ, ఎరువుల తయారీ కోసం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నుంచి ఇద్దరు గ్రీన్ అంబాసిడర్స్ నియామకం చేపడితే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని వెంకటమరణచౌదరి వారికి వివరించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వెంకటరమణచౌదరిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌బీఎం ప్రతినిధి మోహిద్, పంచాయతీ కార్యదర్శి ఎ.భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల్లో సంక్రాంతి సంబరాలు



కొండమల్లేపల్లి : రైతుల వేషధారణలో చిన్నారులు



మిర్యాలగూడ అర్బన్ : డాహిల్ హైస్కూలో..



త్రిపురారం : లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో భోగి మంటలు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని ఆదిత్య పాఠశాల, డౌహిల్ స్కూళ్లలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగల విశిష్టతను తెలిపే విధంగా ముగ్గులు వేసి భోగిపండ్లు పోసి, బసవన్నలు, హరిదాసుల కీర్తణలను విద్యార్థులకు వివరించారు.

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని హౌసింగ్ బోర్డుని మదర్స్ లాప్ పాఠశాలలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా శుక్రవారం విద్యార్థినులు ముగ్గులు వేశారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని రిసి గ్రేట్ స్కూల్‌లో శుక్రవారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా విద్యార్థులు వేసిన వివిధ రకాల ముగ్గులను మండల విద్యాధికారిని వరలక్ష్మి పరిశీలించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీ

హాలియా : పట్టణంలోని అనుముల ప్రభుత్వ పాఠశాల, ఆకాంక్ష పాఠశాలతో పాటు తిరుమలగిరి(సాగర్) మండల కేంద్రంలోని గ్రేట్ వే స్కూల్‌లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులకు రంగవల్లీ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

పెద్దవూర : సంక్రాంతి సంబరాలను మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ప్రత్యేకంగా గంగిరెద్దును రప్పించి ఆటలు ఆడించారు.



పెద్దవూర : జెడ్పీహెచ్ఎస్‌లో..



డిండి: ముగ్గులు వేస్తున్న ఆదర్శ విద్యార్థినులు

త్రిపురారం : మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందస్తు సంక్రాంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తీరొక్క రంగులతో రంగవల్లికలు వేశారు. భోగి మంటలు నిర్వహించారు. ముగ్గులు, సాంస్కృతిక పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

నాగార్జునసాగర్ : నందికొండ పైలాన్‌కాలనీలోని డీఏవీ పాఠశాలలో సంక్రాంతి పండుగ సంబరాలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు భోగిమంటు వేసేందుకు కట్టెలు పేర్చి జెన్‌కో చీఫ్ఇంజనీర్ మంగేష్‌నాయక్ నిప్పు అంటించారు.



నాగార్జునసాగర్ : భోగిమంటను వెలిగిస్తున్న జెన్‌కో చీఫ్ ఇంజనీర్ మంగేష్‌కుమార్

గుర్రంపోడు : మండలంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థినులు సంక్రాంతి ముగ్గులు వేసి అలరించారు. పిట్టలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆవరణ నిండుగా ముగ్గులు వేసిన బాలికలను హెచ్ఎం ఎన్. యాదయ్య, అభినందించారు.

పెద్దఅడిశర్లపల్లి : పీఏపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి కృష్ణవేణి పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఉత్తమ ముగ్గును ఎంపిక చేసి పాఠశాల కరెస్పాండెంట్ చంద్రారెడ్డి బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థులకు గాలిపటాల పోటీలు నిర్వహించారు.



హాలియా : ఆకాంక్ష స్కూల్‌లో భోగిమంటలు వేసిన విద్యార్థులు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని సాయి సిద్ధార్థ పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.

డిండి : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సంక్రాంత్రి పండుగను పురస్కరించుకొని శుక్రవారం విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సంధర్బంగా పాఠశాల ఆవరణలో వివిధ రకాల కలర్లతో విద్యార్థినులు వేసిన ముగ్గులు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.

సంక్షిప్త సమాచారం

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా రవికుమార్

గుర్రంపోడు : టీజీఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా మైలాపురం గ్రామానికి చెందిన దండు రవికుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న శుక్రవారం ఆదేశాలు జారీ చేసినట్లు మండల కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు నియామకపత్రాన్ని జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి వెంకటయ్య రవిరకుమార్‌కు అందజేశారు.

ఎల్ఆర్ఎస్‌ను క్రమబద్ధీకరించుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తులు చేసుకున్న వారు మార్చి 31వ తేదీలో తమ దరఖాస్తులను క్రమబద్ధీకరించాలని, లేకపోతే మూడింత ఆస్తి పన్ను చెల్లించాల్సి ఉంటుందని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ చాంబర్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట మున్సిపల్ ఆర్ఐ జ్ఞానేశ్వరీ, టీపీఎస్ అంజయ్య, జెఎల్ జి. శంకర్ తదితరులు ఉన్నారు.

దాతల సహకారం అభినందనీయం

త్రిపురారం : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు సహకారం అభినందనీయమని త్రిపురారం ఎంఈఓ రవి నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దుబ్బ మీద మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీనివాష్ (ఎస్ఐ) విద్యార్థుల డిజిటల్ చదువులకు రూ. 40 వేలు విలువ గల డిజిటల్ టీవీని అందజేశారు. దాత కుమ్మరి శ్రీనివాస్ (ఎస్ఐ)కు ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, హెచ్ఎం హనుమానాయక్ పాల్గొన్నారు.

శ్రీనయ్య మృతి బాధాకరం

డిండి : మడల పరిధిలోని చెర్కుపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ చెల్లమాల శ్రీనయ్య మృతి బాధాకరమని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. శుక్రవారం చెర్కుపల్లిలో శ్రీనయ్య మృతదేహంపై పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళుర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సిరాజ్‌ఖాన్, వెంకటేశ్వర రావు, నాగార్జునరెడ్డి, హరికృష్ణ పాల్గొన్నారు.

రూ.18వేల వేతనం చెల్లించాలి

హాలియా : ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు నిర్ణయించి అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు, జిల్లా కమిటీ సభ్యుడు ఎస్‌కె బషీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హాలియా పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఆశా వర్కర్లతో కలిసి వారు నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఉన్నారు.

కొనసాగుతున్న సర్వే

చందంపేట: చందంపేట, నేరడుగొమ్ము, దేవరకొండ మండలాల్లో చేపడుతున్న మేజర్, మైనర్ కాల్వల భూ సేకరణ సర్వే కొనసాగుతుంది. మూడు నెలలుగా సర్వే పనులు కొనసాగుతున్నాయి. మరో మూడు నెలల్లోగా సర్వే పనులు పూర్తయ్యి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నారు.